నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 27 డిసెంబర్ 2025 | 8 పేజీలు


## కరీంనగర్లో హైదారాబాద్ లాంటి
# క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తాం

- జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ చూపాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

సూర్య తిమ్మాపూర్

2లో






## నేను రాజీనామా చేయాలా వద్దా అనేది
# ధర్మపురి నియోజకవర్గ ప్రజలే నిర్ణయిస్తారు

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తాను రాజీనామా చేయాలా వద్దా అనేది ధర్మపురి నియోజకవర్గ ప్రజలే నిర్ణయిస్తారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, తన నియోజకవర్గం పూర్తిగా రైతు ఆధారిత ప్రాంతమని, గత ప్రభుత్వాల వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే కరీంనగర్లో ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2016లో జీఓ నెం.71 ప్రకారం ప్రారంభించిన ప్రాజెక్టును 2022 వరకు పూర్తి చేయకపోగా, అంచనాలను రూ.136 కోట్లకు పెంచారని విమర్శించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అప్పటి కాంట్రాక్టర్లతో చీకటి (మిగతా 2లో)



## రైతు పంటలకు
# లాభసాటి ధర చెల్లించాలి

- కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి.సుగుణాకర్ రావు



**సూర్య కరీంనగర్**

రైతు పంటలకు లాభసాటి ధర రాని కారణంగా చాలామంది రైతులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు జీవనోపాది కొరకు తరుముతున్నారు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయం ఆధారంగా దాదాపు 70 శాతం మంది ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని 50% పైగా జనాభా కి ప్రత్యేక ఉపాధి కల్పిస్తున్నారని ఇలాంటి ప్రాముఖ్యత గల రంగాన్ని విస్మరించడం దురదృష్టకరమని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు అన్నారు. దేశంలోనే 70 శాతం మంది ప్రజల ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాలు పెరిగిందే వికసిత్ భారత్ సాధ్యం కాదని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరమని తెలిపారు. ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కారం (మిగతా 2లో)



# రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత బదిలీ

- ఫుల్ అడిషనల్ చార్జ్ కలెక్టరుగా గరీమా అగర్వాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంత కాలంగా సుదీర్ఘ సెలవులో ఉన్న ఆమె తెలంగాణ పబ్లిక్ సర్వీస్ సెక్రటరీగా నియామకం అయ్యారు. బదిలీ అయినా కలెక్టర్ హరిత స్థానంలో ప్రస్తుత ఇంచార్జీ కలెక్టర్ గరీమా అగర్వాల్ ఫుల్ అడిషనల్ చార్జ్ కలెక్టరుగా తదుపరి ప్రభుత్వ ఆదేశాల వరకు



కొనసాగుతారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.




# రైతు పంటలకు లాభసాటి ధర చెల్లించాలి

**(మొదటి పేజి తరువాయి)**

రైతు పంటకు లాభదాటిదారా ఆ పంట రైతుకు దక్కేందుకు దానికి చట్టబద్ధత ఏర్పరచవలసిన అవసరం ఉందని తెలిపారు. కేవలం నినాదాలకు పరిమితం కాకుండా రైతాంగ సమస్యల పరిష్కారం ఆచరణాత్మక ప్రణాళికలు రచించాలని దానికి ప్రధానం రైతు పంటకు లాభ సాటిదారు పొందటమే మార్గమని తెలిపారు.ప్రముఖ రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధిక క్రిమిసంహారక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందని మన పంటల్లో వాటి అవశేషాలు మిగిలి అనేక అనారోగ్యాలకు దారితీస్తుందని క్యాన్సరు కిడ్నీ ఫెయిల్యూర్ హార్ట్ ఎటాక్సు హైపర్ టెన్షర్స్ లాంటి అనేక జబ్బులకు కారణం అవుతుందని అందుకనే మనం సేంద్రియ ఎరువును వాడవలసిన అవసరం ఉందని తెలిపారు. మరొక ప్రముఖ రైతు నాయకులు నరసింహనాయుడు మాట్లాడుతూ రైతులు సంఘటితమై ఉద్యమించింది ప్రభుత్వాలు దిగిరావని మేము నిజామాబాద్ జిల్లాలో సంఘటితంగా పసుపు బోర్డు సాధించుకున్నామని అలాగే రైతుకున్న అనేక సమస్యలకు సంఘటితమై ఉద్యమించటమే ఒకటే మార్గం అని తెలిపారు కె.వికె శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ హార్టికల్చర్ పూలతోటల పెంపకం వల్ల రైతులకు అనేక లాభాలు గ్రహించని మేము అన్ని రకాలుగా సహకారం సిద్ధంగా ఉన్నామని తెలిపారు ప్రముఖ డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాల్లో ఉన్నారని వారు ఆదుకోవాల్సిన మన బాధ్యత ఉందని తెలిపారు రైతు నాయకులు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వల్ల లాభాలు గ్రహించమని తెలిపారు అధ్యక్షులు నేలమడుగు శంకరయ్య మాట్లాడుతూ దాము చింతకుంటలో ఎక్కువగానే విజయవంతంగా నడుపుతున్నామని అదే దారిలో మిగతా గ్రామ రైతులు కూడా సంఘటితం కావాలని తెలిపారు కార్యక్రమంలో ఎఫ్ఈఓ అధ్యక్షులు పలువురు రైతు నాయకులు పాల్గొని రైతునుద్దేశించి అనేక సలహాలు సూచనలు ఇచ్చారు. కిసాన్ గ్రామీణ మేల రైతు సాధికారకతకై రైతు పంటలకు లాభ సాటి ధర ఆ ధర రైతు పొందుటకై చట్టబద్ధత అలాగే రైతు పంట నష్టపోతే ఆ పరిణామంలో పరిహారం అలాగే ప్రతి గ్రామంలో కూడా ఒక ఎఫ్ఈఓ ఏర్పాటు చేసి రైతులను సంగతి తపరచడం మరియు వృద్ధాప్య రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ చెల్లించడం లాంటి తీర్మాలను ఈరోజు కిసాన్ గ్రామీణ మేళాలో రైతులు ఆమోదించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 20 ఎపిఓల అధ్యక్షులు ఉత్తర తెలంగాణకు సంబంధించిన పలువురు రైతు నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.



### నేను రాజీనామా చేయాలా వద్దా అనేది

# ధర్మపురి నియోజకవర్గ ప్రజలే నిర్ణయిస్తారు

**(మొదటి పేజి తరువాయి)**

ఒప్పందాలు చేసుకుని పనులు ప్రారంభించారని ఆరోపించారు.కాళేశ్వరం లింక్%-%2 పేరుతో 1,020 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని, ధర్మపురి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని నాటి సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలు అమలుకాలేదన్నారు. అప్పటి మంత్రులు 146 గ్రామాలకు సాగునీటి సమస్యపై ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని పేర్కొన్నారు.కాళేశ్వరం పేరుతో ఒడ్డెర జాతి ప్రజలను పోలీసులతో బెదిరించి గుట్టలను ఖాళీ చేయించారని, భూములు ఇవ్వకపోతే కేసులు పెడతామని రైతులను భయపెట్టారని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడం తనకు తెలియదని, నిజాలు మాత్రమే మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు.తాను కేవలం ఆరు నెలలుగా మంత్రిగా ఉన్నప్పటికీ, 80 మంది విద్యార్థులను పొలాస అగ్రికల్చర్ కాలేజీకి పంపించి ముఖ్యమంత్రి నాయకత్వంలో రూ.7 కోట్ల బకాయిలను చెల్లించామని తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ మంత్రిగా గత పాలకులు దళిత బిడ్డలను విస్మరించారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నూటికి నూరు శాతం కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో పడిందని, ప్రస్తుతం తమ పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్ డిపో తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ట్రైబల్ మినిస్టర్ ద్వారా రూ.60 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చామని, వాడ%-%వాడ అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని చెప్పారు. మరో మూడు సంవత్సరాల్లో తాను ఇచ్చిన అభివృద్ధి హామీలు అమలు చేయకపోతే రాజీనామాకు సిద్ధమని స్పష్టమైన సవాల్ విసిరారు. అలాగే జనవరి చివరి వారం వరకు గోదావరి పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు స్పష్టమైన ప్రణాళికతో పూర్తి చేస్తామని తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధర్మపురికి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు.

## మీర్జంపేట సమ్మక్క సారాలమ్మ జాతర టెండర్

**-రూపాయలు 10 లక్షల 65 వేలకు వేలం పాడిన వైకుంఠం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర టెండర్ ను అదే గ్రామానికి చెందిన ఉయ్యాల వైకుంఠం రూ 10 లక్షల 65 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఉయ్యాల వైకుంఠం టెండర్ ను వేలంపాటలో పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోశాల శైలజ-సదానందం గౌడ్, ఉప సర్పంచ్ మూల శ్యామల-కుమారస్వామి, వార్డు సభ్యులు ఉయ్యాల చంద్రయ్య, ఉయ్యాల రాజసబ్, పుల్లూరి అన్విత-సాగర్, బొంగోని సరిత-శశి కుమార్, ఉల్లి రాజమణి-రమేష్, గొర్రె సుమలత-ఉదయ్ కుమార్, గోపు హేమలత-కొమురయ్య, బండ మల్లారెడ్డి, కల్వల కిషన్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం

**సూర్య-గోదావరిఖని**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమన్వయంతో పనిచేసి పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలపాలని చెప్పారు.

## సమ్మక్క సారలమ్మ కమిటీ నూతన కార్యవర్గం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని హనుమంతునిపేట సమ్మక్క సారలమ్మ కమిటీ నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . గౌరవాధ్యక్షులుగా రవి కాంత రావు, చైర్మన్ పోల్సాని సుధాకర్ రావు, వైస్ చైర్మన్ గా కందుల సదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య తంగళ్లపల్లి**

జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మునిగల రాజు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆవిష్కృతమైన నూతన సంవత్సర (2026 ) క్యాలెండర్ ను ఆపిష్కరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జే (టోనీ) ,బైర్నేని రాము,సత్తు శ్రీనివాస్ రెడ్డి,పొన్నాల పర్శరాము, సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య, తాడూర్ సర్పంచ్ సదానందం,గుగ్గిళ్ళ భరత్ గౌడ్, చిన్నమనేని ప్రశాంత్,మీరాల శ్రీనివాస్, భారతవ్వ, రేణుక, వెంకట్, ఖాదర్,జి. శ్రీనివాస్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ గ్రామీణ మేళాకు తరలిన శివాజీ రైతు గోనెరెడ్డి సంఘ రైతులు

**సూర్య,రాయికల్**

జాతీయ కిసాన్ జాగారణ్ ఆధ్వర్య ంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహి ంచిన కిసాన్ గ్రామీణ మేళాకు శివాజీ రైతు గోనెరెడ్డి సంఘం రాయికల్ కి చెందిన 20 మంది రైతులు హాజరయ్యారు.ఈ మేళా లో రైతుబాగుకై పల్లె ప్రగతికై రైతు ఆదాయ పెంపుకై, కొత్త కొత్త సాంకేతిక విషయాలపై ఈ మేళాలో రైతులకు వ్యవ సాయ అధికారులు,వ్యవసాయ ఉత్పత్తులు,పనిముట్లు, విత్తనాల కంపెనీ ల ప్రతిని ధులు రైతులకు అవగాహన కల్పించారు.

## నూతన కార్యవర్గానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలి సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లెళ్ళి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కచ్చు ముని రాజు, వార్డ్ సభ్యులు నరపాక రాజేష్ ,నాయకులు వడ్లూరి హరీష్, విజయం సాధించిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణిప్రవీణ్ ని జగిత్యాలలోని వారి స్వగృహంలో శుక్రవారం కలువగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగుళ్ల మధు,వడ్లూరి శ్రీనివాస్, రవీందర్, బోనగిరి రాబిన్ పాల్గొన్నారు.

## కొండాపూర్ లో కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు



**సూర్య మేడిపల్లి**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా శతజాయంతి ఉత్సవాలను గ్రామ శాఖ కార్యదర్శి చెరుకూరి రాజేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎద్దండి భూమయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.1925 డిసెంబర్ 25 రోజున భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు నిండాయని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ లో ఎన్ని చీలికలైనా పేద బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటూ పోరాటాలు చేసిన ఘనత కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి మునుగురి హనుమంతు, ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి ఎదులాపురం దుబ్బరాజం, గ్రామ వికాస ఐక్యవేదిక ప్రెసిడెంట్ పిట్టల నారాయణ, ప్రజానాట్య మండలి ప్రెసిడెంట్ చిట్యాల లక్ష్మణ్, కార్యకర్తలు రాంపల్లి రవీందర్, బొల్లె రాజం, ఎదులాపురం గంగరాజం, ఎదులాపురం శ్రీనివాస్. అనుమల బుచ్చన్న, తాటిపాముల చిన్నన్న, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి మేకల సాయి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో పాల్గొని యూత్ సభ్యులకు దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది. రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం చేకూర్చేలా అలాగే పార్టీ చేస్తున్న సంక్షేమలు గ్రామ గ్రామా న ప్రజలకు తెలిసే విధంగా ప్రతి యొక్క యూత్ కాంగ్రెస్ సభ్యుల మద్దతు కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ , జిల్లా కాంగ్రెస్ శ్రేణులు యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య ధన్వంతరి దేవాలయంలో శుక్రవా రం కుంకుమ పూజలు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమ ంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, భారతల గీత, త్రివేణి, కృష్ణ వేణి, సుమలత, హర్షిని, యశోద, వాణి, రుచిత, నీరజ, ఉషా రాణి, సన్నిహిత, వాణి, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 27 డిసెంబర్ 2025 3


## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ విస్తరణకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గంలో చోటు కోసం ఉత్సాహంగా దరఖాస్తులు సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను చూస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోందని డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ విస్తరణ కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివా స్ తో పాటు పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్, కృష్ణ చైతన్య రెడ్డిలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా





డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను పిసిసి ఆధ్వర్యంలో జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పరిశీలించి అర్హులైన వారికి పదవులను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తమ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు 150 దరఖాస్తులను స్వీకరించినట్లు పరిశీలకు తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న నాయకులు కార్యకర్తలు అందరికీ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు, మైనార్టీ సెల్ నాయకులు సాహెబ్, మాజీ కౌన్సిలర్లు రాగుల జగన్, వేములవాడ బ్లాక్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కొమురయ్య, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రాచర్ల గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సాహెదా బేగం గౌస్, సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, కొండూరి గాంధీరావు, గొట్టె రుక్మిణి, కూతురు వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రెడ్డిమల్ల భాను, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద లింగాపూర్ సర్పంచ్,ఉప సర్పంచ్ లకు సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గన్నేరం వసంత, ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్ , వార్డు సభ్యులు లింగపెల్లి అనిల్ లను శుక్రవారం గ్రామ చాకలి ఐలమ్మ యువ సేన సభ్యులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ శ్రీనివాస్, సాయి, సందీప్, కృష్ణ,రమేష్, దినేష్, అజయ్, సంజిత్,వేణు, స్వామి వేణు తదితరులు పాల్గొన్నారు.

## వంద ఏళ్ళు పూర్తి సిపిఐ పార్టీకి

### - కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి ఆశయ సాధనలో ముందుకు వెళ్తాం -మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి

**సూర్య,ఇల్లంతకుంట**

సిపిఐ పార్టీ ఆవిర్భావించి వంద ఏళ్ళు పూర్తి చేసుకున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న కన్పూర్ లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగిన నాటి నుండి దేశ స్వతంత్ర పోరాటం తో పాటు, హక్కుల కోసం కూడా బ్రిటిష్ వారితో పోరాటాలు చేసిందని, తెలంగాణా విలీనం కోసం రైతాంగ సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాల భూమి పంచి, నిజాం నిరంకుశ



పాలనను అంతం చేసిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సైతం కార్మిక హక్కులు,జీఓ ల అమలు కోసం పోరాటం చేస్తోందని, కనీస వేతనాలు, కార్మికులు ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలని, కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని పోరాటాలు చేస్తోందని వంద ఏళ్ళు గడిచిన నూతనోత్సాహం తో ముందుకు వెళుతోందని, జనవరి 3 న జిల్లాలో 100 సంవత్సరాల సందర్భంగా కార్యక్రమం నిర్వహిస్తామని, జనవరి 18 న ఖమ్మం లో 5 లక్షల మందితో ముగింపు సభ ఉంటుందని, 40 దేశాల నాయకులు పాల్గొంటున్నారు అని, 15 వేల మందితో జనసేవాదల్ కార్యకర్తల కవాతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్, కౌన్సిల్ సభ్యులు సావనపెల్లి మల్లేశం మండల నాయకులు ముత్యాల మల్లారెడ్డి, జుట్టు అఖిల్, వేములవాడ హరీష్, సావనపెల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**- గజ సింగవరంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**
**- సెస్ డైరెక్టర్ నారాయణ రావు,**

**సూర్య, గంభీరావుపేట**



నాణ్యమైన విద్యుత్తును అందించడమే సెస్ లక్ష్యమని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు పేర్కొన్నారు.గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథ కోసం అర్బన్ నూతన ట్రాన్స్ఫార్మర్ ను న్యాప్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు నగర్ సర్పంచ్ పిట్ల బాబు ఉప సర్పంచులు కాపరివేణి భాస్కర్ గొల్లెని నరసింహులు వార్డు సభ్యులు జెల్ల శంకర్ రాజలింగు శీను జజ్జరి అంజయ్య బెజగం రాములు కాశవేణి దేవయ్య నాయకులు రామచంద్రం రాజేష్ సంతోష్ నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారి అంచున అక్రమ గోడ

**-ప్రాణాలకు పెనుప్రమాదం**

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారం లో మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే అక్రమంగా నిర్మించిన గోడ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. రోడ్డుకు అతికిపోయినట్లుగా గోడ కట్టడంతో రహదారి వెడల్పు గణనీయంగా తగ్గి, వాహనదారులు నిత్యం ప్రమాద భయంతో ప్రయాణించాల్సి వస్తోంది.ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు ఎదురెదురుగా వస్తే చిన్న తప్పిదమే ప్రాణాంతకంగా మారే పరిస్థితి



నెలకొంది.గతంలో ఇదే ప్రాంతంలో రోడ్ ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు మరణించారు.ప్రత్యేకించి రాత్రి వేళల్లో, వర్షాకాలంలో గోడ కనిపించక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు అధికంగా ఉన్నప్పటికీ అధికారులు కళ్లుమూసుకున్నట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా చర్యలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. ఇప్పటికైనా అక్రమ గోడను తొలగించి రహదారిని సురక్షితంగా మార్చకపోతే తీవ్ర పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కేకే ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి చేరికలు

**- కాంగ్రెస్ లో చేరిన తుర్కపల్లి సర్పంచ్,వార్డ్ సభ్యులు**

**సూర్య, ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని తుర్కపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రోడ్డ భాగ్య,వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నాయని,అందుకే కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా చేరికలు జరుగుతున్నాయి అన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,మహిళ మండల అధ్యక్షులు వనిత,పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, తంగళ్లపల్లి**



జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మునిగల రాజు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆవిష్కృతమైన నూతన సంవత్సర (2026 ) క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జే (టోనీ) ,బైర్నేని రాము,సత్తు శ్రీనివాస్ రెడ్డి,పొన్నాల పర్శరాము, సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య, తాడూర్ సర్పంచ్ సదానందం,గుగ్గిళ్ళ భరత్ గౌడ్, చిన్నమనేని ప్రశాంత్,మీరాల శ్రీనివాస్, భారతవ్వ, రేణుక, వెంకట్, ఖాదర్,జి. శ్రీనివాస్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు

## నట్టల నివారణ మందులు

గజ సింగవరం గ్రామంలో గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులను సర్పంచ్ ఉమ్మా రెడ్డి విమల పశువైద్యాధికారి రామానుజాదాస్ పంపిణీ చేశారు. గొర్రెల కాపారులు రైతులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## “వీర్ బాల్ దివస్” రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### - వీర్ బాల్ దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్
### - జగిత్యాలలో బిజెపి ఆధ్వర్యంలో బాల దివస్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల బిజెపి ఆధ్వర్యంలో జాతీయ వీర బాలల దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని టి ఆర్ నగర్ గురు ద్వారాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీర్ బాల్ దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ గాంధీ,నెహ్రూల జయంతులు, వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26 న వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి బాల బాలికల్లో విద్యార్థులలో యువతలో దేశభక్తి దైవభక్తి పెంపొందింపజేయాలని డిమాండ్ చేశారు. ఔరంగాజేబు పరిపాలన కాలంలో 1704 సంవత్సరంలో డిసెంబర్ 26వ తారీకున సిక్కుల పదవ మత గురువైన గురు గోవింద సింగ్ కుటుంబాన్ని వజీర్ ఖాన్ అనే ముస్లిం సైన్యాధిపతి తన సైన్యంతో బంధించి ముస్లిం మతం స్వీకరించినట్లయితే మాత్రమే వారిని ప్రాణాలతో వదిలిపెడతామని లేకుంటే హింసించి చంపేస్తామని బెదిరిస్తే గురు గోవిందు సింగ్ చిన్న కుమారులు అయినా ఇద్దరు బాలలు తొమ్మిది సంవత్సరాల వయసు గల జోరావర్ సింగ్, ఆరు సంవత్సరాల వయసు గల ఫతేసింగ్ నవ్వుతూ తమ ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మతం మారబోమని గంభీర స్వరంతో మతం మారడానికి నిరాకరించినందున వారిని ప్రాణాలతో ఉండగానే గోడ కట్టించి సమాధి చేయించాడని మతం మారడాన్ని నిరాకరించి వీర మరణం పొందిన ఆ బాలల స్మారకార్థం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిసెంబర్ 26ను జాతీయ వీర బాలల దినోత్సవం గా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తరఫున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి ఎన్నో వీర చరిత్ర కలిగిన ఘట్టాలను కాంగ్రెస్ పార్టీ మరుగున పడేసిందని అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ మొగలుల ఔరంగజేబు, అక్బర్ ల పేరిట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్పించి తప్పుడు చరిత్రను విద్యార్థి దశ నుండి విద్యార్థుల మస్తిష్కంలోకి పుస్తకం రూపంలో ఎక్కించారని దుయ్యబట్టారు. అందుకే రానున్న రోజుల్లో నిజమైన భారతీయ యోధుల వీర గాథలను వారి చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భారతీయ హిందూ సంస్కృతిపై ముస్లిం మత చాందసవా దులు చేసిన దాడులను రాబోయే తరం వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలల్లో కళాశాలలో మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి విద్యార్థుల్లో యువతలో దేశభక్తి, దైవభక్తి పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా కార్యదర్శులు అభియాన్ కమిటీ సభ్యులు సాంబారి కళావతి, తుకారాం గౌడ్, జగిత్యాల పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కొక్కు గంగాధర్, ఆముద రాజు, జిల్లా సీనియర్ నాయకులు కస్తూరి సత్యం, స్థానిక సిక్కు మత గురువు బబుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలి సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపెల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కచ్చు ముని రాజు, వార్డ్ సభ్యులు నరపాక రాజేష్ ,నాయకులు వద్లూరి హరీష్, విజయం సాధించిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణిప్రవీణ్ ని జగిత్యాలలోని వారి స్వగృహంలో శుక్రవారం కలువగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగుళ్ల మధు,వద్లూరి శ్రీనివాస్, రవీందర్, బోనగిరి రాబిన్ పాల్గొన్నారు.

## కొండాపూర్ లో కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా శతజాయంతి ఉత్సవాలను గ్రామ శాఖ కార్యదర్శి చెరుకూరి రాజేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎద్దండి భూమయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.1925 డిసెంబర్ 25 రోజున భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు నిండాయని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ లో ఎన్ని చీలికలైనా పేద బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటూ పోరాటాలు చేసిన ఘనత కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి మునుగురి హనుమంతు, ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి ఎదులాపురం దుబ్బరాజం, గ్రామ వికాస ఐక్యవేదిక ప్రెసిడెంట్ పిట్టల నారాయణ, ప్రజానాట్య మండలి ప్రెసిడెంట్ చిట్యాల లక్ష్మణ్, కార్యకర్తలు రాంపల్లి రవీందర్, బొల్లె రాజం, ఎదులాపురం గంగరాజం, ఎదులాపురం శ్రీనివాస్. అనుమల బుచ్చన్న, తాటిపాముల చిన్నన్న, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిసాన్ గ్రామీణ మేళాకు తరలిన శివాజీ రైతు గోనెరెడ్డి సంఘ రైతులు

**సూర్య,రాయికల్**



జాతీయ కిసాన్ జాగారణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడి యంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ గ్రామీణ మేళాకు శివాజీ రైతు గోనెరెడ్డి సంఘం రాయికల్ కి చెందిన 20 మంది రైతులు హాజరయ్యా రు.ఈ మేళా లో రైతుబాగుకై పల్లె ప్రగతికై రైతు ఆదాయ పెంపుకై, కొత్త కొత్త సాంకేతిక విషయాలపై ఈ మేళాలో రైతులకు వ్యవసాయ అధికారు లు,వ్యవసాయ ఉత్పత్తులు,పనిముట్ల, విత్తనాల కంపెనీ ల ప్రతిని ధులు రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా రైతులకు కొన్ని కంపెనీల విత్తనాలు,వ్యవసాయ పనిముట్లు,ఇతర వస్తువులను తక్కువ ధరలకే అంద జేశారు.ఈ సందర్భంగా శివాజి రైతు సంఘం సభ్యులు ఈ కార్యక్రమ నిర్వహాకులు జాతీయ కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు పొలసాని సుగు ణకర్ రావు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డైరెక్టర్ పడిగెల రవీందర్ రెడ్డి ,పాతూరి రమాపతి రెడ్డి,మోటకాడి మోహన్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కడపటి రాజేందర్ రెడ్డి,పాతూరి జలపతి రెడ్డి,జిల్లాల గంగారెడ్డి ,జిల్లాల సుధాకర్ రెడ్డి ,జిల్లాల సతీష్ రెడ్డి, పడిగెల కిషోర్ రెడ్డి,లక్కాడి శ్రీనివాస్ రెడ్డి ,పటేల్ గంగారెడ్డి, కడపటి మోహన్ రెడ్డి,తురగ నవీన్ రెడ్డి, కుర్మ సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## నిధుల మంజూరి కోరుతూ ఎమ్మెల్యే కు వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల అంబేద్కర్ మాదిగ సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి అంబేద్కర్ మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్.సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరి అశోక్ కుమార్ కోరిన సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు,కే.సత్యన్నారాయణ, వి.ప్రకాశ్ రావు,ఎస్.తిరుపతి, ఎమ్.డి.యాకూబ్, మానాల కిషన్,కట్ట గంగాధర్,కందుకూరి సత్యనారాయణ, ఎమ్.డి.ఏఎక్బాల్,సయ్యద్ యూసుఫ్, బి.రాజేశ్వర్,నాయిని సంజీవ రావు, విఠల్,పబ్బా శివానందం, జిల్లా, డివిజన్ల, మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొన్నంకు ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

**సూర్య , ఇల్లందకుంట**



హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గింగిలే రామారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మేమేంటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో జరిగే ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందించారు. తిరుపతి దేవస్థానం లడ్డును కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిసెల పరమేష్, గోలి కిరణ్ ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి మేకల సాయి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో పాల్గొని యూత్ సభ్యులకు దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది. రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం చేకూర్చేలా అలాగే పార్టీ చేస్తున్న సంక్షేమలు గ్రామ గ్రామా న ప్రజలకు తెలిసే విధంగా ప్రతి యొక్క యూత్ కాంగ్రెస్ సభ్యుల మద్దతు కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ , జిల్లా కాంగ్రెస్ శ్రేణులు యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం కుంకుమ పూజలు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, భారతల గీత, త్రివేణి, కృష్ణ వేణి, సుమలత, హర్షిని, యశోద, వాణి, రుచిత, నీరజ, ఉషా రాణి, సన్నిహిత, వాణి, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 27 డిసెంబర్ 2025 5


# పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**సూర్య జూలపల్లి**

పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శు క్రవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల ను మండలంలోని పలు గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు రూ. 24 లక్షలపై విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావుమాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుం డా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో ప్రజా ఉపయో గ పనులను తాము అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోచాలు, జూలపల్లి సర్పంచ్ పాతకుల అనూష, వడ్కాపూర్ సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి ,అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తొంటి మధుకర్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబో యిన నరసింహం,వార్డు సభ్యు లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు లోక జలపతి రెడ్డి,బండి స్వామి,ఈర్ల స్వామి,ఆర్ఐ భవానీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని ప్రధాన చౌరస్తా లో సిరిశెట్టి మల్లేష్ కు సంబంధించిన దుకాణాన్ని కూల్చివేసిన ఘటనను గర్హిస్తూ సేవ్ రామగుండం పేరుతో ఏర్పాటైన అఖిలపక్షాల జేఏసీ ఆధ్వర్యంలో శు క్రవారం ఇక్కడి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించే జ్ఞానాన్ని కాంగ్రెస్ నాయకులకు ప్రసాదించాలని రాజ్యాంగ స్ఫూర్తిదాత బాబాసా హెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకు లు అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారంగా ఏర్పడి తమ ఐక్యతను చాటుతూ బాధితుల పక్షాన నిలబడతామని భరోసా ఇచ్చారు. అనంతరం రామగుండం మున్సిపల్ కార్యాల



యం ముందు బైఠాయించి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు అర్ధరాత్రి పూట అక్రమంగా కూల్చిన సిరిశెట్టి మల్లేష్ ఇంటిని తిరిగి నిర్మించి ఇవ్వాల ని, వారి కుటుంబం చేస్తున్న న్యాయ పోరాటానికి జేఏసీ అండగా ఉంటుందని చెప్పారు. సేవ్ రామగుండం జేఏసీ కోఆర్డినేటర్స్ పర్లపల్లి రవి, కొండపర్తి సంజీవ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి, నారాయణదాస్ మారుతి, మూల విజయా రెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, బిజెపి నాయకు లు మచ్చ విశ్వాస్, జక్కుల నరహరి, పిడుగు కృష్ణ, జనసేన నాయకులు ఆశ్రిత్ గౌడ్, రవీం దర్, రంజిత్, హెచ్ఎంఎస్ నాయకులు తోట వేణు, ఐఎఫ్ టీయు నాయకు లు ఐ.కృష్ణ, రాజేశ ం, బీఎస్పీ నాయకులు ఎరుకల రాజనర్సయ్య, న్యూ ఇండియా పార్టీ నాయకులు జెవి.రాజు తదితరులతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ పాలకవర్గానికి పద్మశాలి సంఘం సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ బంగారి రమేష్, ఉపసర్పంచ్ గోలి సుధాకర్, అలాగే వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని, మేజర్ గ్రామపంచా యతీకి సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా అవకాశం రావడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విశ్వాసంతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంది సేవలందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్ వార్డ్ సభ్యులు గోలి శ్రీనివాస్ గోలి నరేష్ సబ్బని సంతోష - రాజమల్లు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి -రాజు. బైరి కుమార్ గోలి రమణయ్య గోలి రంగయ్య గోలి శ్రీకాంత్. సంతోష్ శంకర్ లష్మినారాయణ శ్రీరగం కేశేవులు హరికృష్ణ. దాసరి శ్రీనివాస్ పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.




## మార్కండేయ స్వామి మాల ధారణ దీక్షలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ధర్మ రక్షణకై శ్రీ మార్కండేయ స్వామి మాలధారణ దీక్షలు లోకా కళ్యానార్థమై శ్రీ భక్త మార్కండేయ స్వామి మాల ధారణ దీక్షలు కాల్వ శ్రీరాంపూర్ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దీక్షల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత శ్రీ భక్త మార్కండేయ మాల ధారణ దీక్షల గురు స్వామి పద్మ కుల రత్న చిలుక నరసప్ప పద్మశాలి ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ స్వామి మలధారణ దీక్షలు స్త్రీలు, పురుషులు అన్ని వర్గాల ప్రజలు ఆచరించవచ్చున్నారు. దీక్షల వలన గ్రహ బాధలు దోషాలు తొలగిపోవును శుభాలు కలుగును, వివాహది, ఉద్యోగుల వ్యాపారుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. 2026 జనవరి ఒకటి నుండి అర్ధ మండల దీక్షలు మార్కండేయ స్వామి జన్మదినం జనవరి 26 వరకు కొనసాగుతాయని గురు స్వామి చిలుక నరసప్ప తెలిపారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బనిరాజమల్లు, కాల్వ శ్రీరాంపూర్ పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు గోలి సుధాకర్, ఆడెపు రాజు, కార్యద ర్శి చీరాల శంకర్, ఉపాధ్యక్షులు ఓడ్నాల రాజన్న,ఆడేపు శ్రీనివాస్ ,గోలి రంగయ్య , కోశాధికారి ఓడ్నాల రమేష్, యువజన సంఘం అధ్యక్షులు బైరి కుమార్, గోలి కేశవులు, గోలి శ్రీకాంత్, లక్ష్మీనారాయణ ,శ్రీరం గం,హరికృష్ణ, కర్నె శంకర్, దాసరి శ్రీనివాస్ ,జడల రాజు ,నూతి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరి కోరుతూ ఎమ్మెల్యే కు వినతి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల అంబేద్కర్ మాదిగ సంఘం సభ్యు లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో కలిసి అంబేద్కర్ మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## మీర్జంపేట సమ్మక్క సారాలమ్మ జాతర టెండర్

**-రూపాయలు 10 లక్షల 65 వేలకు వేలం పాడిన వైకుంఠం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర టెండర్ ను అదే గ్రామానికి చెందిన ఉయ్యాల వైకుంఠం రూ 10 లక్షల 65 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఉయ్యాల వైకుంఠం టెండర్ ను వేలంపాటలో పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోశాల శైలజ-సదానందం గౌడ్, ఉప సర్పంచ్ మూల శ్యామల-కుమారస్వామి, వార్డు సభ్యులు ఉయ్యాల చంద్రయ్య, ఉయ్యాల రాజసబ్, పుల్లూరి అన్విత-సాగర్, బొంగోని సరిత-శశి కుమార్, ఉల్లి రాజమణి-రమేష్, గొర్రె సుమలత-ఉదయ్ కుమార్, గోపు హేమలత-కొమురయ్య, బండ మల్లారెడ్డి, కల్వల కిషన్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం

**సూర్య-గోదావరిఖని**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమన్వ యంతో పనిచేసి పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలపాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు నాయకులపై కూడా ఉందని గుర్తు చేశారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ కమిటీ నూతన కార్యవర్గం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతునిపేట సమ్మక్క సారలమ్మ కమిటీ నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . గౌరవాధ్యక్షులుగా రవి కాంత రావు, చైర్మన్ పోల్సాని సుధాకర్ రావు, వైస్ చైర్మన్ గా కందుల సదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య తంగళ్లపల్లి**

జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మునిగల రాజు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆవిష్కృతమైన నూతన సంవత్సర (2026 ) క్యాలెండర్ ను ఆపిష్కరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జే (టోనీ) ,బైర్నేని రాము,సత్తు శ్రీనివాస్ రెడ్డి,పొన్నాల పర్శరాము, సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య, తాడూర్ సర్పంచ్ సదానందం,గుగ్గిళ్ళ భరత్ గౌడ్, చిన్నమనేని ప్రశాంత్,మీరాల శ్రీనివాస్, భారతవ్వ, రేణుక, వెంకట్, ఖాదర్,జి. శ్రీనివాస్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో పాలన మురువాలె..!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కొత్త పాలకవర్గాలు కొలువుదీరడంతో 23 నెలల నుంచి కొనసాగిన ప్రత్యేక పాలన ముగిసినట్లయింది. ఇన్నాళ్లు గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగడంతో ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. దీంతో కార్యదర్శులే అప్పులు చేసి గ్రామాల్లో అత్యవసర పనులు చేపట్టారు. ఇక నుంచి పాలకవర్గాలు పగ్గాలు చేపట్టడంతో పల్లెప్రజలు అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.




**- గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు...**

సర్పంచులు, వార్డు సభ్యులకు గ్రామాల్లో నిధుల లేమి సవాలుగా మారనుంది. కొత్తగా గెలుపొంది ఉత్సాహంగా ఏపనులైనా చేపడతామంటే ఒక్క రూపాయి కూడా లేకపోవడంతో పాలన అనే సందేహాలు నెలకొన్నాయి. దీనికి తోడు గ్రామాల్లోని పాత సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గ్రామాల్లో పేరుకుపోయిన పలు సమస్యలు, అప్పుల చిట్టా, పెండింగ్ బిల్లులు చెల్లించడమే వారికి ఇబ్బందిగా మారనుంది. ప్రభుత్వాలు కరుణించి ఆర్థికసంఘం నిధులు విడుదల చేస్తే.. కాస్తఉపశమనం లభించనుంది. అంతకుముందు 23 నెలలకు సంబంధించి 15వ ఆర్థికసంఘం నిధులు మాత్రమే విడుదలయ్యాయి.నిబంధల ప్రకారం పాలకవర్గాలు ఉంటేనే కేంద్రం ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నిధులను ఆపేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వలేదు. దీంతో గ్రామ పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. అటు సర్పంచ్లు చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా, ఇటు పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం చేపట్టిన ఏ ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులురాక పోవడంతో వారు అప్పుల పాలయ్యారు.

**- సర్కార్ నిధులిస్తేనే అభివృద్ధి..**

పంచాయతీల్లో గత ప్రభుత్వం ప్రతినెలా కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం కూడా కలిపి నిధులు ఇస్తూ వచ్చింది.దీంతో చిన్న పంచాయతీకి రూ.50 వేలు, పెద్ద పంచాయతీలకు రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్రతినెలా ఆయా గ్రామాల్లోని జనాభాను బట్టి నిధులు ఇచ్చింది. ఆ నిధులు పారిశుద్ధ్యం, వీధిలైట్ల మరమ్మతు, తాగునీటికి సంబంధించిన మోటార్ల మరమ్మతు, ట్రాక్టర్ల నిర్వహణ, డీజిల్ వంటి అత్యవసరమైన వాటికి అప్పులు తెచ్చి పనులుచేశారు. చివరకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. కొత్త పాలకవర్గాలు కొలువుదీరుతుండడంతో, పాత బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత వారిపైనే పడనుంది.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

పనిచేయాల్సి ఉంటుంది. అల్పాహారం అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ మల్కా కొమరయ్యలు నిర్మల్ బయలుదేరి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి గారు జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్నరాజులు నాయకులు బాణాల లక్ష్మారెడ్డి ఇతర బిజెపి నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్చురీ భవనాన్ని పాత స్థలంలోనే నిర్మించాలి.

*(మొదటి పేజీ తరువాయి)*

ఊరుకునేది.. విద్యార్థులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి గుత్తేదారుకు భాజపా నాయకులు కలిసి సమస్యను విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్పి ప్రసాద్, పట్టణ ఉపాధ్య క్షులు గజ్జల మహేష్, నాయకులు శ్రీకాంత్ సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ సభ్యులు గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, గ్రామ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాసచారి, వసంత నర్సింలు, బుద్దా సత్తయ్య, మాధవ రెడ్డి, నట్ట లింగంలను సొసైటీ మాజీ చైర్మన్ బాలగౌని రాజా గౌడ్ తో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, బాగా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తిప్పని ఇస్తరి, సంతోష్, బాలరాజు ఉన్నారు.



## ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తాడి బిలోలి గ్రామ సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ మరియు గ్రామస్తులు కలిశారు. శుక్రవారం నిజామాబాదులోని ఎమ్మెల్యే నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సన్మానం చేపట్టారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందడంతో ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుని కలిసినట్లు సర్పంచ్ తెలిపారు. తాడి బిలోలి గ్రామ అభివృద్ధికి సహాయ సహకారం అందించాలని కోరారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ రాజేశ్వర్,గ్రామస్తులు మల్ల సాయిలు, తదితరులు ఉన్నారు.



## పారిశ్రామిక కేంద్రంలో ఆరోగ్య సర్వే

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న పారిశ్రామిక వాడలో శుక్రవారం మండల వైద్యాధికారి దివ్య ఆదేశా ల మేరకు ఆరోగ్య సర్వే నిర్వహిం చారు.ఈ సందర్భంగా గర్భిణి స్త్రీల వివరాలను సేకరించి వారు సరైన సమయంలో ఆరోగ్య కేంద్రంలో టీకాలు ఇప్పించుకోవాలని అవగాహన కల్పించారు. చలి తీవ్రత దృశ్యా అనారోగ్య సమస్యలు తలెత్తుతే ఆస్పత్రిలో సంప్రదించాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని వివరించారు. ఈ కార్యక్రమ ంలో ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్య కర్తలు రేణుక, వనజ, సంతోషి, సుకన్య, గీత, లావణ్య సిబ్బంది ఉన్నారు.

## ఎంపీ నిధులతో షెడ్డు నిర్మాణం

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ బోర్గం (పీ) ఆయిదో డివిజన్ శివారు రజక సంఘం వద్ద ఉన్న ఆలయ ప్రాంగణంలో ఎంపీ అర్వింద్ నిధులు రూ. 3 లక్షలతో చేపట్టిన షెడ్డు నిర్మాణ పనులు పూర్తియ్యాయి. బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేష్ షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. నాయకులు శాస్త్రి ఆనంద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను వ్యాధుల బారి నుండి కాపాడుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



పశువులను వ్యాధుల బారి నుండి కాపాడుకోవాలని, పట్టణ సర్పంచ్ రేఖ సుదర్శన్ చెప్పారు. శుక్రవారం మండల కేంద్ర శివారులో గొర్రెల మేకల కొట్టాల వద్ద నట్టల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ వైద్యాధికారి దేవేందర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. పశువులలో నట్టల వలన ఆకలి మందగించి గొర్రెలు మేకలు బరువు తగ్గుతాయన్నారు.ఈ అవకాశాన్ని గొర్రెల మేకల పెంపకపు దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది భరత్, సురేష్, మోహిన్, వార్డు సభ్యులు, గొర్ల మేకల పెంపకపు దారులు పాల్గొన్నారు

## అనారోగ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**సూర్య- బిక్కనూర్**



అనారోగ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని, మండలం లోని అంతంపల్లి సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి చెప్పారు. శుక్రవారం గ్రామంలోని రెండో వార్డు పరిధిలో మురికి కాలువల శుభ్రత పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను మురికి కాల్వలలో పడి వేయకుండా గ్రామపంచాయతీ రిక్షాలలో వేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా సహకరిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు చిట్టెడి సుధాకర్ రెడ్డి, నాయకులు బాబు, రాకేష్ రెడ్డి, అమృత రెడ్డి, మల్లారెడ్డి,పున్న అఖిల్, భానుతేజరెడ్డి, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించిన షబ్బీర్ అలీ

**సూర్య- బిక్కనూర్**



నూతన సంవత్సర 2026 కు సం బంధించి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ డిసిసిబి ఉమ్మడి జిల్లాల డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్లు బాలగోని రాజా గౌడ్, గంగల భూమయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి మహ మ్మద్ ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయించాలి

**సూర్య రెంజల్**



గొర్రెలకు మేకలకు ప్రభుత్వ అందిస్తున్నటువంటి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయిం చాలని సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో రైతులకు సంబంధించిన గొర్రెల మేకలకు ప్రభుత్వ అందిస్తున్న టువంటి నట్టల నివారణ మందులను కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలో సుమారు 1250 గొర్రెలకు 450 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రామాల్లోని లబ్ధిదారులకు అభివృద్ధి మేరకు ఉచితంగా నట్టల నివారణ మందులను అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి విట్టల్, జూనియర్ పశు వైద్యాధికారులు గంగరాజు, నాగరత్న, పశువైద్య సిబ్బంది సావిత్రి,లక్ష్మణ్,యశ్వంత్, భాస్కర్ మరియు జీవాల పెంపకం దారులు హనుమన్లు, గంగరాజు, దేవదాస్, శ్రీనివాస్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మండల పూజా ముగింపు ఉత్సవం

## - అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన శాస్తా ఆలయం

**సూర్య జమ్మికుంట**

అపర శబరిమల గా ఖ్యాతి పొందిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 27వ మండల పూజ మహోత్సవ ముగింపు శుక్రవారం వైభవంగా జరిగింది 41 రోజులపాటు శబరిమల అయ్యప్ప దేవాలయంలో జరిగిన కార్యక్రమాలను అనుసరించి జమ్మికుంట. శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు మండల పూజ ముగింపు



ఉత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ శర్మ ప్రేమ్ నారాయణ రతన్ శర్మ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కలశ పూజ నిర్వహించారు అనంతరం దంపతులు పాల్గొనగా లక్ష్మీ గణపతి హెూమం రుద్ర హెూమం నవగ్రహ హెూమం శాస్త్ర హెూమం జరిపించారు అనంతరం ఆలయ అష్టదిక్కుల బలిహరణ నిర్వహించారు 41 రోజుల పాటు జరిగిన లక్ష్మీ గణపతి హెూమం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి వైభవంగా జరిపించారు అనంతరం స్వామివారికి కలశ పూజ నవవిధభిషేకములను జరిపారు మండల పూజ ముగింపు సూచికగా ధ్వజ అవరోహణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిరిమల్లె జయేందర్ గురుస్వామి మామిడాల మనోహర్ గురుస్వామి వొళ్ళాల



జగదీశ్వర్ ఇమ్మడి భాస్కర్ అనుమాస రాజేందర్ గురుస్వామి ముష్కే వీర్రాజు ప్రతాప్ రెడ్డి అడ్వాల శ్రీధర్ వెంకటరెడ్డి సహారా శ్రీను శరణ్య శ్రీను ఒగ్గు రమేష్ వొల్లాల దామోదర్ పసునూటి మురళి సాంబయ్య తోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు పుర ప్రముఖులు జమ్మికుంట మండల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**




ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడు తూ వేం నరేందర్ రెడ్డి ప్రజా జీవితంలో సౌమ్యుడిగా అందరికి అందుబా టులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, అసంపల్లి వాసు, శభానా మహమ్మద్,శ్రీధర్ రెడ్డి,తోట అంజయ్య,ముల్కల కవిత, అట్టెపు వేణు,అష్రఫ్,మహమ్మద్ భారీ,బషీర్, మసూద్,మాసూమ్ ఖాన్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వల్భాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఎల్క దేవాల్ రెడ్డి ఏకగ్రీవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఎల్క దేవాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.



ఉపా ధ్యక్షులు కామిడి మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రటరి కాంతాల సమ్మి రెడ్డి, కోశాధికారి కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొలను రాఘ వ రెడ్డి, కలువల ప్రవీణ్ రెడ్డి, సదాశివ రెడ్డి, బుచ్చిరెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొలను రెడ్డి, ముఖ్య సలహా దారులుగా ఆదిరెడ్డి, కామిడి ప్రతాప రెడ్డి లు ఎన్నికయ్యారు. అనంతరం రెడ్డి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రమశిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### -ఏసిపి మాధవి

**సూర్య, హుజురాబాద్ రూరల్**




క్రమశిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల శీతాకాల శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజానికి అనుగునంగా అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థినీల పట్ల ఎవరైనా ఇబ్బందికరంగా ప్రవర్తించిన షీ టీమ్ లు సహాయం తీసుకోవాలన్నారు. షీ టీం యొక్క ప్రయోజనాలను ఆమె వారికి వివరించారు. శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజానికి ఉపయోగపడే సైనికుల లాంటివారని అన్నారు. రిటైర్డ్ జిల్లా పంచాయతీ ఆఫీసర్ హనుకు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవకు ప్రతిరూపాలన్నారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. సుగుణ, పలువురు అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య,వీణవంక**

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఫసిద్దీన్ లను శుక్రవారం గ్రామానికి చెందిన సైనికుడు బషీరుద్దీన్ ఘనంగా సత్కరించారు. స్థానిక మసీదులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో



బషీరుద్దీన్ వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటి సభ్యులు, ముస్లిం మత పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెట్టుబడిదారీ దోపిడీకి కళ్లెం వేసేది కమ్యూనిస్టులే

### - కరీంనగర్‌లో ఘనంగా సిపిఐ వందేళ్ల సంబరాలు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**



పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల దోపిడీకి నిరంతరం కళ్లెం వేసింది భారత కమ్యూనిస్టు పార్టీనేనని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. అంతరాలు లేని సమ సమాజ నిర్మాణం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ వందేళ్లుగా పోరాడుతోందని పేర్కొన్నారు. సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కరీంనగర్‌లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందని, స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటివరకు కార్మిక, కర్షక, పేద ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ, అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ, సమాచార హక్కు వంటి ప్రజాపక్ష చట్టాల సాధనలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శిస్తూ, వాటిపై ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

### -సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఎగర వేసిన మండల కార్య



దర్శి బోయిని తిరుపతి అనంతరం వారు మాట్లాడుతూసిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో పార్టీ జెండాలు ఆవిష్కరించడం జరిగింది. పోలంపల్లి పర్లపెల్లి మొగిలిపాలెం నల్లగొండ నుస్తులాపూర్ మల్లాపూర్ గ్రామాలలో గ్రామ శాఖల ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తిరుపతి కొనియాడారు .దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచింది. బ్యాంకులను జాతీయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది నాటి నుంచి నేటి వరకు భవిష్యత్ తరాలకు కార్మికులకు కర్షకులకు రైతులకు యువకులకు అండగా ఉండేది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అజయమైనది కమ్యూనిజం అజరామమైనది సోషలిజం అని తిరుపతి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ సూరం మల్లేశం మరి కొమురయ్య సదానందం రమేష్ కుమార్ రాజయ్య ముత్త ఏల్లస్వామి మేకల శ్రీనివాస్ పిట్టల తిరుపతి మల్లేశం దళపతి ఐలయ్య హరీష్ రవి తిరుపతిలు పాల్గొనడం జరిగింది

## పద్మశాలి సమాజానికి స్వర్గం మల్లేశం సేవలు మరువలేనివి

**సూర్య కరీంనగర్**



పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు స్వర్గం మల్లేశం పద్మశాలి సమాజానికి స్ఫూర్తిదాయక వ్యక్తి అని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు వాసాల రమేష్ అన్నారు. కరీంనగర్‌లోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ కళ్యాణమండపంలో మల్లేశం జన్మదినం సందర్భంగా రచయిత తడక యాదగిరి రచించిన మల్లేశం జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన మల్లేశం ఉపాధ్యాయుడిగా, వ్యాపారవేత్తగా ఎదిగి పద్మశాలి సంఘ అభివృద్ధికి విశేష సేవలందించారని ప్రశంసించారు. 1984లో పద్మశాలి యువజన సంఘం స్థాపనలో కీలక పాత్ర పోషించారని, నిరుపేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కల్పించి అనేక మందిని ఉన్నత స్థాయికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా, ఉమ్మడి జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన పచ్చునూరు సర్పంచ్

**సూర్య కరీంనగర్**



మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయనకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ కిషన్ తోపాటు వార్డు సభ్యులు తాళ్ల వెంకటేశ్, నెలవేణి సుశీల, కోమల్ల నరేష్ లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పచ్చునూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. గ్రామ అవసరాల మేరకు చేపట్టే అభివృద్ధి పనులకు అధిక నిధులు కేటాయిస్తానన్నారు. గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీ నూతన పాలకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, ముఖ్యంగా విద్యుత్,పారిశుద్ధ్యం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పచ్చునూరు ఉప సర్పంచ్ మూడగాని అనిల్, వార్డు సభ్యులు పిట్టల సువర్ణ, పిట్టల మల్లేశం, దాసారం అనిత, పూసాల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి,రొంటాల లక్ష్మారెడ్డి,బుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హరినామ స్మరణతో మారుమోగిన మెట్‌పల్లి

### - ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ

### - పడిపూజ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు - అలరించిన భక్తి సంకీర్తనలు

**సూర్య మెట్‌పల్లి:-**

హరినామస్మరణతో పట్టణం మారుమ్రోగింది . శుక్రవారం పట్టణంలోని ఎస్సారెస్పీ కాలువ ప్రక్కన గల అయ్యప్ప దేవాలయం లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, అయ్యప్ప దేవాలయ గౌరవ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అయ్యప్ప మహా పడి నిర్వహించగా గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమ చారి కరములచే పూజ జరిగింది. ముందుగా స్వామి వారి చిత్రపటాలను, పుష్పాలను మాజీ ఎమ్మెల్యే నివాసం నుండి భాజా భజంత్రీలతో ఎదుర్కొంటు ఆలయంలోకి తీసుకువచ్చి,ప్రత్యేకంగా ఎర్పాటు







చేసిన అరటీ మండపాలలో గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి వారినీ ఆవహనం చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య గణపతి, సుబ్రహ్మణ్యం, శంకు, గంట, కలిశ, నవగ్రహా, ధ్వజస్తంభ,పూజలు చేసి అయ్యప్పస్వామి వారికి పంచా మృతలతో అభిషేకాలు చేశారు అయ్యప్ప అష్టోతరాలు చేసి,18 మెట్ల పూజ చేసీ పడీ వేలిగించారు.అనంతరం గురుస్వాములుకు సత్కారం జరిగింది.అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమ్రోగగా స్వాములు భక్తి పరవశంలో మునిగితేలారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ,మాజీ మార్క్ పెడ్ చైర్మన్ బాపు రెడ్డి, గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మాటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్, చిలమంతుల శివకుమార్, తోట ప్రసాద్, జెట్టి లక్ష్మణ్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి..

### - 99 లక్షలతో తారు రోడ్డుకు శంకుస్థాపన.. - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నాణ్యత ప్రమాణాలతో హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ దేవాలయాలకు వెళ్ళే రోడ్లను నిర్మించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలోని హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డుకు 99 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే విజయరమణ రావును శాలు వాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా పాలనలో



అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు . రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత భూములకు చక్కటి విలువ వస్తుందని తెలిపారు. రోడ్ల నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు సహకరించాలని అలాగే ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి 33 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరిగేలా సహకరిస్తానన్నారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగు రాజయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు. నిత్యజీవితంలో రోజువారి కార్యక్రమాన్నీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు



ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని అన్నారు. నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతో పాటు ప్రాక్టికల్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు.తాను గతంలో సైంటిస్ట్ గా పని చేసిన అనుకొని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం, సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జె వి వి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామచంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు, ఆర్ వెంకటేశ్వరరావు, ఎన్ దేవేందర్, గంగారాం, శంకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం :

### - సూర్య పత్రిక కథనానికి స్పందన

**సూర్య మేడిపల్లి/ భీమారం**

సూర్య పత్రిక లో బుధవారం రోజు ఆపదలో ఉన్నకుటుంబానికి ఆర్థిక సాయం అనే శీర్షికకు స్పందించిన ముంబైలో ఉన్న చెక్కరికోట నందకిషోర్ కుటుంబం శుక్రవారం రోజు పిస్కా లక్ష్మీ ప్రసాద్ లకు 5000/- రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయాన్ని మన్నెగూడెం గ్రామ పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ ఆడెపు రాములు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ లు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దాసరి పరంధామ్, కటకం చిన్న భూమయ్య, వడ్లకొండ గంగాధర్ లు పాల్గొని కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు.



## శిశు మందిర్ హైస్కూల్లో సప్తశక్తి సంగం మహిళల్లో చైతన్య జ్యోతి

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సప్తశక్తి సంగం పేరుతో మహిళా చైతన్య కార్యక్రమం శుక్రవారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి 250 మందికి పైగా మహిళల హాజరై ఉత్సాహాన్ని నింపారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఆకుల శైలజ, కార్యక్రమ అధ్యక్షులుగా సముద్రాల ప్రణీత రాణి, సన్మాన గ్రహీతలుగా తోట సునీత, సిరికొండ పుష్పలత,ముఖ్య వక్తలుగా అలివేలు మంగ, వాణి సక్కుబాయి పాల్గొన్నారు. వాణి సక్కుబాయి సందేశం ఇస్తూ " భారతదేశ పురోగతిలో మహిళల పాత్ర అనితర సాధ్యమని పేర్కొన్నారు. మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. కుటుంబం నుంచి సమాజం వరకు మహిళలు చేసే సేవలు, కృషి దేశ అభివృద్ధికి పునాది లాంటివని తెలియజేశారు". అలివేలు మంగ మాట్లాడుతూ" రోజువారి జీవితంలో కుటుంబం పర్యావరణహిత చర్యలు అవలంబించడం, భూమి వనరులను సంరక్షించడం, ప్రకృతిని కాపాడే అలవాటులను అభివృద్ధి చేసుకోవడం భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గొప్ప బహుమతి అని పేర్కొన్నారు".ఇట్టి కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ,సాంబశివరావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.



## శబరిమల యాత్రకు వెళ్తున్న కన్నె స్వాములకు భక్తుడి ఔదార్యం

**సూర్య కరీంనగర్**

శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్ప స్వాములకు ఓ భక్తుడు తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. కరీంనగర్ భగత్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇటీవల నిర్వహించిన అయ్యప్ప స్వామి తెప్పోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా: ఇప్పలపల్లి మల్లేశం – మంజుల కుమారులు: మనీష్. అనుదీప్ లు శబరిమల యాత్రకు బయలుదేరే కన్నె స్వాములకు దక్షిణ అందించారు. ఈ సహాయాన్ని శుక్రవారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో తెప్పోత్సవ కమిటీ చైర్మన్ డి. సంపత్ గురుస్వామి, మహా పాదయాత్ర గురుస్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో కొంతమంది కన్నె స్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి దిలీప్ రెడ్డి గురుస్వామి, రుద్రాక్ష కృష్ణ గురుస్వామి, మల్లికార్జున్, రాజు గురుస్వామి, రంజిత్ స్వామి, రఘురాం రెడ్డి స్వామి, శ్రీకర స్వామి, బస్ రాజు స్వామి, సాయి స్వామి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



